TGTEL/26/A5513

వార్తదీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 58 | 19 శనివారం సెప్టెంబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

సుప్రీంకోర్టుకు వెళ్లను: దానం నాగేందర్ కీలక ప్రకటన

- అనర్హత వేటుపై హైకోర్టు తీర్పును గౌరవిస్తున్నట్టు తెలిపిన దానం
- సుప్రీంకోర్టుకు వెళ్లే ఉద్దేశం లేదని స్పష్టీకరణ
- ప్రజాక్షేత్రంలో, ఎన్నికల్లోనే పోరాడతానని వెల్లడి
- పోరాటాల ద్వారానే ఈ స్థాయికి వచ్చానన్న దానం నాగేందర్

తనపై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పుపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పందించారు. ఈ తీర్పును ర్పును తాను గౌరవిస్తున్నట్టు పేర్కొన్న ఆయన, మీడియా సమావేశంలో తన తదుపరి నిర్ణయ వచ్చినా ప్రజల మద్దతుతో పోరాడి విజయం సాధిస్తాను" అని ధీమా వ్యక్తం చఒట్టిన హైకోర్టు, దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై ఉన్నత న్యాయస్థానానికి వెళ్లే అవకాశం ఉన్నప్పటికీ, నాగేందర్ మాత్రం తన పోరాటాన్ని ప్రజాక్షేత్రానికే పరిమితం చేయాలని నిర్ణయించుకున్నారు.

మా ఆస్తులు తీసుకుని రూ. 1,000 కోట్లు ఇవ్వండి: రేవంత్ కు

కేటీఆర్ సవాల్..!


- బీఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్న కేటీఆర్
- హైదరాబాద్ అభివృద్ధి కోసం రాత్రంబవళ్లు ప్రయత్నించామని వెల్లడి
- కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల భూమి ఉందని అసత్య ప్రచారం చేశారని మండిపాటు



ఫార్ములా ఈ-రేస్ కేసులో నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టు విచారణకు హాజరైన అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లా డుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరు చుకుపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టో హామీ లను అమలు చేయడం వదిలేసి, బీఆర్ఎస్ నాయకులను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఏకైక లక్ష్యంగా మారిందని ఆయన ఆరోపిం చారు. కేసీఆర్ కుటుంబం రూ. లక్ష కోట్లు కొల్లగొట్టిందని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలను ప్రస్తావిస్తూ కేటీఆర్ ఒక సంచలన ఆఫర్ విసిరారు. "మా కుటుంబ ఆస్తులన్నింటినీ ప్రభుత్వమే తీసుకుని, దానికి ప్రతిఫలంగా మాకు రూ. వెయ్యి కోట్లు ఇస్తే ఎక్కడ సంతకం పెట్టమన్నా పెడతాను. మిగిలిన రూ. 99,000 కోట్లతో ప్రజలకు ఇచ్చిన హామీలను, సంక్షేమ పథకాలను అమలు చేయండి" అని సవాల్ చేశారు. అలాగే భూకేటాయింపుల ఆరోపణలపై మాట్లాడుతుండగా, గతంలో కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల భూమి ఉందంటూ అసత్య ప్రచారం చేశారని, కానీ ఇటీవల అసెంబ్లీ వేదికగా రేవంత్ రెడ్డి స్వయంగా కేసీఆర్‌కు ఉన్నది కేవలం 67 ఎకరాలేనని ఒప్పుకున్నారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా బెదిరేది లేదని, న్యాయపరంగానూ, రాజకీయంగానూ ఈ వేధింపులను ఎదుర్కొంటామని కేటీఆర్ స్పష్టం చేశారు.

చంద్రబాబు చేతుల మీదుగా.. విశాఖలో

చారిత్రక ఘట్టం...



- విశాఖలో 40 ఏళ్ల సమస్యకు కూటమి ప్రభుత్వం పరిష్కారం
- రూ.8,874 కోట్ల విలువైన 399 ఎకరాల భూమి క్రమబద్ధీకరణ
- ఇంటిపై పూర్తి హక్కు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్న ముఖ్యమంత్రి
- విశాఖ అభివృద్ధిలో పేదలను భాగస్వాములను చేస్తామని వెల్లడి

రేపు 28,445 కుటుంబాలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయనున్న సీఎం చంద్రబాబు

విశాఖపట్నంలో దశాబ్దాలుగా నెలకొన్న ఒక జటిల సమస్యకు పరిష్కారం లభించింది. ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని, వాటిపై యాజమాన్య హక్కుల కోసం 40 ఏళ్లుగా ఎదురుచూస్తున్న వేలాది పేద, మధ్య తరగతి కుటుంబాల కల రేపు సాకారం కానుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం విశాఖపట్నం వేదికగా ఈ చారిత్రక కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. మొత్తం 28,445 కుటుంబాలకు రూ.8,874 కోట్ల విలువైన భూమిపై సంపూర్ణ హక్కులు కల్పిస్తూ పట్టాలను అందజేయనున్నారు.దశాబ్దాల సమస్యకు ఫుల్‌స్టాప్ విశాఖ నగర పరిధిలోని అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాల్లో పేదలు ఇళ్లు నిర్మించుకుని దశాబ్దాలుగా నివసిస్తున్నారు. అయితే, ఆ ఇంటి స్థలంపై వారికి పూర్తి హక్కులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆస్తిని అమ్ముకోలేని, బదలాయించలేని పరిస్థితితో పాటు, భవిష్యత్తుపై భరోసా కరవైంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కూటమి ప్రభుత్వం నడుం బిగించింది. మొత్తం 399 ఎకరాల విస్తీర్ణంలోని 19,33,853 చదరపు గజాల భూమిని క్రమబద్ధీకరించి, ఆయా కుటుంబాలకు పూర్తి హక్కులు కల్పించేందుకు రంగం సిద్ధం చేసింది. విశాఖలో ఇంత భారీ స్థాయిలో భూముల క్రమబద్ధీకరణ చేపట్టి పట్టాలు పంపిణీ చేయడం ఇదే తొలిసారి.

...మిగతా 2 లో...

సిద్దిపేట భూముల్లో కాషాయ జెండాలు పాతుతాం: కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బండి సంజయ్

తీవ్ర ధ్వజం...

- భూకబ్జా ఆరోపణలకు ఆధారాలు ఉంటే భూములు స్వాధీనం చేసుకోవాలన్న బండి సంజయ్.
- కేసీఆర్ కు పుట్టుకతోనే వందల ఎకరాలు లేవనే విషయం అర్థమవుతోందని వ్యాఖ్య.
- కేసీఆర్ గతమంతా అవినీతి, భూదందాలతో నిండిపోయిందని ఆరోపణ.



మీ ఆశీస్సులు నాకు కొత్త

శక్తినిచ్చాయి...

- పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ మోదీ కృతజ్ఞతలు
- దేశవ్యాప్తంగా చేపట్టిన సేవా కార్యక్రమాలను అభినందించిన ప్రధాని
- వికసిత భారత్ నిర్మాణం కోసం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు

తన పుట్టినరోజు సందర్భంగా దేశవిదేశాల నుంచి వెల్లువెత్తిన శుభాకాంక్షలు, ఆశీస్సులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు చూపిన ప్రేమ, ఆప్యాయత తనను ఎంతగానో కదిలించాయని, భారత ప్రజలకు సేవ చేసేందుకు కొత్త శక్తిని ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం సోషల్ మీడియాలో ఒక సందేశాన్ని పోస్ట్ చేశారు."దేశవ్యాప్తంగా, ప్రపంచ నలుమూలల నుంచి వెల్లువెత్తిన శుభాకాంక్షలు, ఆశీస్సులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రతి ఒక్కరి ఆత్మీయ పదం నాకు అమూల్యమైనది. ...మిగతా 2 లో...



22ఏ భూములపై సర్కార్ కీలక నిర్ణయం..

- సమస్యలకు చెక్ పెట్టేలా హైలెవల్ కమిటీ!



తెలంగాణలో సెక్షన్ 22-ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాకు సంబంధించి భూ యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పెండింగ్ విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కరించేందుకు హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసింది. దీనిపై ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ముగ్గురు ఉన్నతాధికారులతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. సీసీఎల్ఏ కమిషనదుర్కొంటున్న క్షేత్రస్థాయి సమస్యలు, వారి విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కారానికి అవసరమైన కార్యాచరణను రూపొందించనుంది. ఏళ్లుగా నిషేధిత జాబితాలో భూములు ఉండటంతో వాటి క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్ల విషయంలో పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీపై భూ యజమానుల్లో ఆశలు నెలకొన్నాయి. సమస్యలను వేగంగా పరిశీలించి పరిష్కారం చూపే దిశగా కమిటీ పనిచేయనుంది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించగా, తాజాగా ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

కేసీఆర్, హరీశ్ రావు భూములపై

పూర్తి ఆధారాలు ఉన్నాయి

- కేసీఆర్ ఓవర్ లాప్ ల్యాండ్‌లో ఉన్నారన్న పొంగులేటి
- 2004లో ఒక ఎకరా మాత్రమే చూపించిన కేసీఆర్‌కు వందల కోట్ల భూములు ఎలా వచ్చాయని ప్రశ్న
- తమ గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదని వ్యాఖ్య



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఓవర్ లాప్ ల్యాండ్‌లో ఉన్నారని, సర్వే అనంతరం వ్యత్యాసాలు బయటపడితే ఆయనకు నోటీసులు ఇస్తామని తెలంగాణ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. 2004 ఎన్నికల అఫిడవిట్‌లో కేవలం ఒక ఎకరం భూమి మాత్రమే ఉందని చూపించిన కేసీఆర్‌కు వందల కోట్ల విలువైన భూములు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. తమ భూముల కోసం వచ్చిన దళితులను నిలబెట్టి పసుపు నీళ్లు చల్లించిన చరిత్ర కేసీఆర్ కుటుంబానిదని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ మంత్రి హరీశ్ రావుపై కూడా పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. వట్టినాగులపల్లి భూమిపై హరీశ్ రావు మాటలు మార్చుతున్నారని, ట్రస్ట్ పేరిట భూములను దారి మళ్లించారని ఆరోపించారు. ఇరిగేషన్ మంత్రిగా ఉన్న సమయంలో రంగనాయక్ సాగర్ ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న 13 ఎకరాల భూమిని డిలీట్ చేయించి, అతి తక్కువ ధరకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. అంతేకాకుండా రూ. 5.40 కోట్ల ప్రభుత్వ నిధులతో ఆ ల్యాండ్‌కు ప్రయోజనం చేకూరేలా రోడ్డు వేయించుకున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తమ వ్యాపార కుటుంబాలపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదన్న మంత్రి, ఈ భూ అక్రమాలకు సహకరించిన అధికారులు ఎంతటివారైనా సరే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, సిద్దిపేటలో ఆక్రమణకు గురైన భూముల్లో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మిస్తామని స్పష్టం చేశారు.

TGTEL/26/A5513 వార్తదీపిక

కుంభమేళా తరహాలోనే రాబోయే గోదావరి పుష్కరాలు





-ఏప్రిల్ నాటికి పనులు పూర్తి కావాల్సిందే

-గత పుష్కరాల్లో తలెత్తిన సవాళ్లు ఈసారి పునరావృతం కావొద్దు

-ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసుకుని సమష్టిగా ఏర్పాట్లు చేయండి

-గోదావరి పుష్కరాలు-2027 కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో అధికారులకు మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలు

వార్త బిపీక న్యూస్ :

కుంభమేళా తరహాలోనే రాబోయే గోదావరి పుష్కరాలను నిర్వహించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని, అందుకు అనుగుణంగా వచ్చే ఏప్రిల్ నాటికి పనులు పూర్తయ్యేలా ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసుకుని సమష్టిగా ముందుకెళ్లాలని అధికారులను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. గత పుష్కరాల్లో తలెత్తిన సవాళ్లు ఈసారి పునరావృతం కాకుండా క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని వారికి దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం ఆయన అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్‌లో నిర్వహించిన "గోదావరి పుష్కరాలు – 2027" కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోదావరి పుష్కరాల సన్నద్ధత, ప్రముఖ దేవాలయాల వద్ద అభివృద్ధి పనులు, ఘాట్ల నిర్మాణం, రవాణా, మౌలిక వసతులు, ఇతర ఏర్పాట్ల పురోగతిపై సమీక్షించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పుష్కర ఏర్పాట్లలో సమన్వయ లోపం తలెత్తకుండా జిల్లాలవారీగా ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. రద్దీ అధికంగా ఉండే టైర్-1 ప్రాంతాల్లో అత్యాధునిక సాంకేతికతతో కూడిన కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా చేపట్టాల్సిన అదనపు ఏర్పాట్లపై ఘాట్ల వారీగా ప్రత్యేకంగా కలెక్టర్లతో క్షేత్రస్థాయి అధ్యయనం చేయించామన్నారు. పుష్కరాలు మొదలయ్యే నాటికి పూర్తయ్యే అవకాశమున్న పనులకే తొలుత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. చివరి వరకూ వేచి చూడకుండా గ్రౌండ్ రియాల్టీకి అనుగుణంగా ప్రతి పనికి ఒక నిర్దేశిత గడువును విధించుకోవాలని ఆదేశించారు. ఆయా పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేలా ఇంటిగ్రేటెడ్ డ్యాష్‌బోర్డ్‌ను వెంటనే అందుబాటులోకి తేవాలని స్పష్టం చేశారు. ఇంజినీర్ల కొరత తలెత్తకుండా ఆర్‌అండ్‌బీ, ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్‌పై తీసుకోవాలన్నారు. పుష్కరాల సమయంలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ముందే ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించాలని చెప్పారు. భద్రాచలం వద్ద ఎస్‌టీపీ నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. ఎన్ని నిధులనైనా కేటాయించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని, పుష్కర ఏర్పాట్లు,

పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుంది

-మంథని మున్సిపల్ చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్

-నూతనంగా పదవులు పొందిన వారిని ఘనంగా సన్మానించిన మున్సిపల్ పాలకవర్గం

వార్త బిపీక న్యూస్ ::

పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని మంథని మున్సిపల్ చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్ పేర్కొన్నారు.రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ల ఆశీస్సులతో పదవులు పొందిన వారిని మంథిని మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యదర్శిగా ఎన్నికైన ఆరెల్లి కిరణ్ గౌడ్, మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం చైర్మన్ గా నియామకమైన వంగల తిరుమలేష్, శ్రీ గౌతమేశ్వర ఆలయం చైర్మన్ గా నియామకమైన గుండ రాజు లను మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, పాలకవర్గం తరుఫున వారిని ఘనంగా సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పథకాలను, మంథని నియోజకవర్గంలో, మంథని మున్సిపల్లో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆరెల్లి కిరణ్ గౌడ్ కి సూచించారు, శ్రీ లక్ష్మీనారాయణ ఆలయ చైర్మన్ వంగల తిరుమలేష్, శ్రీ గౌతమేశ్వర ఆలయ చైర్మన్ గుండ రాజు లకు రాబోయే పుష్కరాలను విజయవంతం చేయాలని, పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూసుకోవాలని, శ్రీ లక్ష్మీనారాయణ ఆలయం వద్ద ఏ పండుగ జరిగిన భక్తులు ఎక్కువగా వస్తారు.కాబట్టి తగిన భద్రతలు చేపట్టి, ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూసుకోవాలని ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ లకు సూచించడం జరిగింది.మీ ముగ్గురికి కూడా మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు ల, మా పాలకవర్గం కూడా మీకు ఎల్లప్పుడూ మద్దతు గా ఉంటమన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి ఆరెల్లి కిరణ్ గౌడ్, శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయం చైర్మన్ వంగల తిరుమలేష్, శ్రీ గౌతమేశ్వర ఆలయం చైర్మన్ గుండ రాజు లు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అవకాశం కల్పించినందుకు ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు,టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



11వ వార్డు గణపతి పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ దంపతులు

వార్త బిపీక న్యూస్ :

మంథని మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మున్సిపల్ చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్, వారి సతీమణి మాజీ ఎంపీటీసీ పోడ్నాల ప్రవళిక పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



మంథని శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గా గుండా రాజు

-నియామకపు ఉత్తర్వులను అందజేసిన మంత్రి శ్రీధర్ బాబు

-ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్న గుండా రాజు

వార్త బిపీక న్యూస్ :

: మంథని పట్టణంలోని గోదావరి నది ఒడ్డునగల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ గా బోయిని పేట మాజీ వార్డు సభ్యుడు గుండా రాజు నియామక మయ్యారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం గుండా రాజు ను దేవాలయ చైర్మన్ గా నియమించిన ఉత్తర్వులను అంద జేశారు. శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాల యం చైర్మన్ గా తనను నియమి ంచడం పట్ల గుండారాజు హర్షం వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తన ఎన్నికకు సహకరించిన మంథని మున్సిపల్ చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, బోయినిపేట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం తన వంతు కృషి చేస్తానని, ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఈ సందర్భంగా గుండా రాజు పేర్కొన్నారు. గుండా రాజుకు శ్రీ గౌతమేశ్వర దేవాలయ చైర్మన్ పదవి రావడం పట్ల మంథని పట్టణంలోని ముదిరాజులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు



మీ ఆశీస్సులు నాకు కొత్త శక్తినిచ్చాయి...

మొదటిపేజీ తరువాయి

ఇది ప్రజలకు సేవ చేసేందుకు నాకు పునరుత్తేజాన్ని ఇస్తుంది" అని ప్రధాని తన పోస్టులో తెలిపారు. తన పుట్టినరోజున దేశవ్యాప్తంగా ఎందరో పౌరులు 'సేవా' కార్యక్రమాల్లో పాల్గొనడాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. నిస్వార్థ సేవ మన జాతీయ స్ఫూర్తిలో అంతర్భాగమని, అది సామాజిక బంధాలను బలోపేతం చేస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే లక్ష్యాన్ని ప్రధాని గుర్తుచేశారు. "వికసిత భారత్ నిర్మాణానికి మనమందరం కలిసికట్టుగా కృషి చేద్దాం" అని పిలుపునిచ్చారు. ప్రధాని పుట్టినరోజున అధికారిక కార్యక్రమాలకు బదులుగా రక్తదాన శిబిరాలు, పరిశుభ్రత కార్యక్రమాలు, మొక్కలు నాటడం, ఉచిత వైద్య శిబిరాలు వంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించడం ఇటీవలి కాలంలో ఆనవాయతీగా మారింది.రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు, కళాకారులతో పాటు సామాన్య పౌరులు సైతం ప్రధానికి శుభాకాంక్షలు తెలిపారు. వ్యక్తిగత మైలురాళ్లను సైతం జాతీయ లక్ష్యాలతో అనుసంధానించడం ద్వారా దేశ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ప్రధాని సందేశంలో మరోసారి స్పష్టంగా కనిపించింది.

నందిగ్రామ్‌లో అనూహ్య మలుపు.. కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించిన మమత!

మొదటిపేజీ తరువాయి

తమ పార్టీ అభ్యర్థి నామినేషన్‌ను ఉపసంహరించుకున్న నేపథ్యంలో, బీజేపీకి వ్యతిరేకంగా 'ఇండియా' కూటమి ఐక్యతను చాటేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు.ఉప ఎన్నికకు ఇంకా నెల రోజుల సమయం ఉండగానే, మమత నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అభ్యర్థి సంచితా ప్రధాన్ అనూహ్యంగా తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. ఈ పరిణామంతో తాము మరో అభ్యర్థిని బరిలోకి దించబోమని, కాంగ్రెస్ అభ్యర్థి మిలన్ ప్రధాన్‌కు పూర్తిస్థాయిలో మద్దతిస్తామని మమతా బెనర్జీ వెల్లడించారు.ఈ సందర్భంగా మమత బెనర్జీ మాట్లాడుతూ, "మేము పోరాటానికి సిద్ధంగా ఉన్నాము. దేశం నుంచి బీజేపీని తరిమికొట్టడమే మా లక్ష్యం. ఇండియా కూటమికి మా పూర్తి సంఘీభావం ఉంటుంది" అని పేర్కొన్నారు. అంతకుముందు రోజు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తనకు ఫోన్ చేశారని, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సైతం మద్దతు తెలుపుతూ సందేశం పంపారని ఆమె వివరించారు. ఇదే క్రమంలో బీజేపీని ఒక 'జుమ్లా పార్టీ'గా ఆమె అభివర్ణించారు.రాష్ట్ర సచివాలయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి సువేందు అధికారిని కలిసిన తర్వాత సంచితా ప్రధాన్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకోవడం గమనార్హం. కాగా టీఎంసీలోని రెండు వర్గాలకు ఎన్నికల సంఘం కొత్త గుర్తులను కేటాయించింది. మమత వర్గానికి 'ఫుట్‌బాల్ ప్లేయర్', ప్రత్యర్థి వర్గానికి 'ఎస్వలప్' గుర్తులను కేటాయించిన సంగతి తెలిసిందే.

'మొదట శివసేన.. తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు టీఎంసీ'.. ఎన్నికల సంఘంపై రాహుల్ షాకింగ్ కామెంట్స్

మొదటిపేజీ తరువాయి

ప్రతిపక్ష పార్టీని చీల్చి, ఆ తర్వాత దాని ఎన్నికల గుర్తును లాక్కునే విధంగా ఒకే తరహా పరిణామాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. 'ఓట్ల చోరీ, ప్రభుత్వం చోరీ.. ఇప్పుడు పార్టీ చోరీ కూడా' అంటూ విమర్శలు చేశారు. అయితే ఎన్నికల సంఘం మాత్రం టీఎంసీలో రెండు వర్గాలు పార్టీపై హక్కు కోరుతున్న నేపథ్యంలోనే ఈ మధ్యంతర నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. మమతా బెనర్జీ వర్గం, మరో వర్గం ఇకపై 'ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' పేరు, 'ఫ్లవర్స్ అండ్ గ్రాస్' గుర్తును ఉపయోగించకూడదని ఆదేశించింది. రెండు వర్గాలు కొత్త పేర్లు, గుర్తుల నుంచి తమకు కావాల్సిన వాటిని ఎంచుకోవాలని సూచించింది. ఈ నిర్ణయం తుది తీర్పు కాదని, వివాదంపై తుది నిర్ణయం తర్వాత తీసుకోనున్నట్లు ఈసీ స్పష్టం చేసింది. అక్టోబర్ 6న నందిగ్రామ్, రెజినగర్ అసెంబ్లీ స్థానాలకు ఉపఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలోనే ప్రస్తుత టీఎంసీ పేరు, గుర్తుపై తాత్కాలిక ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. ఇదే సమయంలో మమతా వర్గం ప్రత్యామ్నాయ పేరు, గుర్తు ఎంపికలను ఈసీకి పంపింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా ఈసీ నిర్ణయాన్ని తప్పుబట్టారు. టీఎంసీని బలహీనపరిచే ప్రయత్నంగా ఆయన అభివర్ణించారు. బీజేపీకి ఈసీ అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపణలు చేశారు. ఇవన్నీ కాంగ్రెస్ నేతల ఆరోపణలేనని, ఎన్నికల సంఘం మాత్రం తన మధ్యంతర ఉత్తర్వుల్లో రెండు వర్గాల హక్కులను సమానంగా ఉంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.

చెబితే నేనే భోజనం పెట్టి పాలం చూపించేవాడ్ని: హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి

ఇంత భారీ స్థాయిలో పోలీసు బలగాలతో రావాల్సిన అవసరం లేదు" అని ఆయన వ్యాఖ్యానించారు.తన జీవితం ఒక తెరిచిన పుస్తకమని స్పష్టం చేసిన హరీశ్ రావు, క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించి ప్రజలకు నిజాలు చెప్పాలని కాంగ్రెస్ నేతలను కోరారు. తాను ఎన్నడూ భూకబ్జాలకు పాల్పడలేదని, ప్రజాధనాన్ని దోచుకోలేదని స్పష్టం చేశారు. తన ఆస్తుల వివరాలన్నీ ఎన్నికల అఫిడవిట్‌లో స్పష్టంగా ఉన్నాయని, వాటిని గమనించిన ప్రజలు తనను ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని ఆయన గుర్తుచేశారు.

సిద్దిపేట భూముల్లో కాషాయ జెండాలు పాతుతాం: కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బండి సంజయ్ తీవ్ర ధ్వజం...

మొదటిపేజీ తరువాయి

సిద్దిపేట భూముల వ్యవహారంపై తెలంగాణ రాజకీయం మరింత వేడెక్కింది. ఈ వివాదంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భూకబ్జాలకు సంబంధించి నిజంగా ఆధారాలు ఉంటే వెంటనే ఆ భూములను స్వాధీనం చేసుకుని కేసీఆర్ కుటుంబంతో సహా బాధ్యులైన బీఆర్ఎస్ నేతలకాలకు తెరలేపిందని, కేసీఆర్‌తో లాలూచీ పడేందుకే అసెంబ్లీలో ప్రత్యేక విచారణ కమిషన్ వేశారా అని ఎద్దేవా చేశారు.కేసీఆర్ గతమంతా అక్రమాలు, అవినీతి, భూదందాలతోనే నిండిపోయిందని బండి సంజయ్ ఆరోపించారు. ఎన్నికల అఫిడవిట్లను పరిశీలిస్తే కేసీఆర్ పుట్టుకతోనే వందల ఎకరాల యజమాని కాదనే విషయం స్పష్టమవుతుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకే బాటలో పయనిస్తూ పరస్పర ఆరోపణలతో కాలయాపన చేస్తున్నాయని, ఈ భూదోపిడీపై త్వరలోనే బీజేపీ ఆధ్వర్యంలో 'దండయాత్ర' చేపడతామని హెచ్చరించారు. ఆక్రమిత భూముల్లో కాషాయ జెండాలు పాతి పేదలకు పంచుతామని స్పష్టం చేసిన బండి సంజయ్, భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే రెండు పార్టీల అవినీతి, భూఆక్రమణలపై కఠిన విచారణ జరిపిస్తామని చెప్పారు.

TGTEL/26/A5513 వార్త దీపిక

భక్తిశ్రద్ధలతో శ్రీ గణనాథుని దర్శనం

శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో రాజు ముదిరాజ్

అమీన్పూర్, సెప్టెంబర్ 18, వార్త దీపిక న్యూస్ :

పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మండలం బి.రంగూడ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డిపేట్, పటేల్‌గూడ గ్రామ పరిధిలో గల రెయిన్బో మెడోస్ కాలనీ, బిహెచ్ఇఎల్ మెట్రో కాలనీ, యాక్సిస్ హోమ్స్ కాలనీ, సృజన లక్ష్మి నగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వివిధ వినాయక మండపాలను అమీన్పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో ప్రతిష్ఠించిన శ్రీ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. నిర్వాహకులు, భక్తులతో కలిసి గణేశ్ ఉత్సవాల విశిష్టత గురించి మాట్లాడారు. అనంతరం రెయిన్బో మెడోస్ కాలనీలో నూతనంగా నిర్మాణం చేస్తున్న శివపార్వతుల ఆలయ ఆవరణలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ మన పండుగలు కేవలం ఆచారాలు మాత్రమే కాదని, మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను తరతరాలకు అందించే వేదికలు. శ్రీ గణనాథుని ఉత్సవాలు భక్తితో పాటు సమాజంలో ఐక్యతను పెంపొందించే సందర్భం. సనాతన ధర్మం మనకు భక్తితో పాటు ధర్మం, సేవ, పరస్పర గౌరవం, మానవత్వం వంటి విలువలను నేర్పుతుంది. మన దేవాలయాలు, పండుగలు, సంప్రదాయాలను గౌరవిస్తూ యువత కూడా మన సంస్కృతిని తెలుసుకుని ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. శ్రీ గణనాథుని ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి, ఐశ్వర్యం నెలకొనాలని కోరుకుంటున్నాను. శివపార్వతుల అనుగ్రహంతో ప్రతి ఒక్కరి జీవితంలో శుభం కలగాలని ప్రార్థిస్తున్నాను.” అని ఈర్ల రాజు ముదిరాజ్ అన్నారు.


గణపయ్య నిమజ్జనం స్థలం పరిశీలన





సంగారెడ్డి, సెప్టెంబర్ 18, వార్త దీపిక న్యూస్ :

వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పట్టణంలో వినాయక నిమజ్జనం సందర్భంగా చెరువు కట్ట వద్ద చేపట్టిన నిమజ్జనం, భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పరిశీలించారు. నిమజ్జన ప్రాంతంలో ఏర్పాటు చేసిన లైటింగ్, బ్యారికేడింగ్, భద్రతా చర్యలు, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, నాయకులు కూన సంతోష్, మహేష్, శ్రీకాంత్ గౌడ్, సతీష్ రెడ్డి, వెంకట్రాజు, నవాజ్, వంశీ, అశ్విన్, హరీష్, ప్రశాంత్, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ సాజిద్, నాయకులు నరేన్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.





కన్నుల పండుగ గా ముగిసిన గణనాథుని శోభాయాత్ర

జిల్లా వ్యాప్తంగా గణనాథుని శోభాయాత్రలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా (న్యూస్ ప్రతినిధి):

జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన గణనాథుని శోభాయాత్రను కన్నుల పండుగగా నిర్వహించి, భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ దంపతులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలను వడ్డించారు. అనంతరం గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ దంపతులు గణనాథుని శోభాయాత్రను ప్రారంభించారు. ఈ శోభాయాత్రలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి, క్రమశిక్షణ, ఐక్యతతో గణనాథుని శోభాయాత్ర నిర్వహిస్తూ, నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గణనాథుని శోభాయాత్రలు, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించుకోవాలని ప్రజలకు సూచించారు. శోభాయాత్రలు, నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా పోలీసుశాఖకు ప్రజలు, నిర్వాహకులు సహకరించాలని కోరారు.





విజయరాజు తల్లి సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలి

ఎంపీ రఘునందన్‌రావు

సంగారెడ్డి, సెప్టెంబర్ 18, వార్త దీపిక న్యూస్ :

ఇటీవల గుండె శస్త్రచికిత్స చేయించుకుని ప్రస్తుతం కోలుకుంటున్న డిజెఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు, జర్నలిస్ట్ రాపాక విజయరాజు తల్లిని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు పరామర్శించారు. శుక్రవారం ఆమె నివాసానికి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటిస్తూ మందులు క్రమం తప్పకుండా వాడుతూ తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఆమె త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాపాక విజయరాజు, ఆయన సతీమణి విజయలక్ష్మి, ఇతర కుటుంబ సభ్యులతో ఎంపీ రఘునందన్‌రావు ఆత్మీయంగా మాట్లాడారు. గుండె శస్త్రచికిత్స అనంతరం ఆమె ఆరోగ్య పరిస్థితి, వైద్యులు అందిస్తున్న సూచనలు, ప్రస్తుతం కొనసాగుతున్న చికిత్స తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఎంపీ రఘునందన్‌రావు రాపాక విజయరాజు తల్లిని పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాపాక విజయరాజు మాట్లాడుతూ తన తల్లిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన ధైర్యం చెప్పారు. ఆయన వెంట కొండాపురం జగన్, తలారి యాదగిరిలు ఉన్నారు. శస్త్రచికిత్స అనంతరం తమ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పడం ఎంతో ఆత్మీయతను కలిగించిందని పేర్కొన్నారు.

వినాయక మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి సెప్టెంబర్ 18, వార్త దీపిక న్యూస్ :

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని వివిధ వినాయక మండపాలను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సందర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఛత్రపతి యూత్ ఆధ్వర్యంలో నరేష్ రావు నిర్వహించిన వినాయక మండపాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప నిర్వాహకులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి , మాజీ ఎంపీటీసీ లాడే మల్లేశం, మాజీ కౌన్సిలర్ కసిని శ్రీకాంత్, సదాశివపేట పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, మండల అధ్యక్షుడు చక్రపాణి, యువత నాయకులు శ్రవణ్ రెడ్డి, మల్లేశం, వెంకటేష్ తదితరులు, కాలనీ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.





వినాయక విగ్రహాల నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించిన ఆర్డీఓ

వార్త దీపిక న్యూస్

మిర్యాలగూడ ఆర్డీఓ వేములపల్లి బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేయనున్న వినాయక విగ్రహాల నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమాలు సజావుగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ పరిశీలనలో మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ తహసీల్దార్, ఎంపీడీఓ, వేములపల్లి మండల ఎస్‌హెచ్‌ఓ, మత్స్యశాఖ అధికారులు, సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు. నిమజ్జన ప్రదేశంలో భద్రత, పారిశుధ్యం, రాకపోకలు, అవసరమైన మౌలిక వసతులు తదితర ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టాలని అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జన సమయంలో భక్తులు, నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు.

జై భవానీ యూత్ గణేష్ మండపం వద్ద అన్నదానం

సంగారెడ్డి, సెప్టెంబర్ 18, వార్త దీపిక న్యూస్ :

సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి జై భవానీ యూత్ గణేష్ మండపం వద్ద 12వ వార్డు కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చింతా సాయినాథ్ హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ నిర్వాహకులు చింతా సాయినాథ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ, భక్తులకు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దశరథ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, లాడే బాలు, కిష్టారెడ్డి, జానీ తదితరులు పాల్గొన్నారు. భక్తులు, స్థానిక యువత, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం

- ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు చిట్ల నారాయణ

వార్త దీపిక న్యూస్ : :

అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఉప సర్పంచ్‌ల మండల ఫోరం అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, చోర్పల్లి ఉప సర్పంచ్ చిట్ల నారాయణ అన్నారు. ఆసిఫాబాద్ మండలం చోర్పల్లి గ్రామ పంచాయతీలో శుక్రవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కమ్మరి పెంటయ్య, ఉప సర్పంచ్ చిట్ల నారాయణ వార్డు సభ్యులతో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా చిట్ల నారాయణ మాట్లాడుతూ “అర్హత ఉన్న ఏ ఒక్క కుటుంబం కూడా సంక్షేమ పథకాలకు దూరం కాకూడదు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా క్షేత్రస్థాయిలో నిరంతరం కృషి చేస్తాం” అని స్పష్టం చేశారు. స్మార్ట్ రేషన్ కార్డులతో ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత పారదర్శకంగా మారడంతో పాటు లబ్ధిదారులకు రేషన్ పొందడంలో సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు అర్హతకు సంబంధించిన కీలక పత్రాలని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి కార్డు అందే వరకు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలన అధికారి చందు, గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి, వార్డు సభ్యులు కమ్మరి పోచయ్య, అనిత, రాజేష్, రేషన్ డీలర్ చిట్ల జనార్ధన్, గ్రామస్థులు రొమాజీ, రావుజీ, బిక్కు, అంకులు తదితరులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



TGTEL/26/A5513 వార్త దీపిక

ఇర్ఫాని దర్గా 24 వ ఉర్సు ఉత్సవాలు

సంగారెడ్డి, సెప్టెంబర్ 18, వార్త దీపిక న్యూస్ :

జిల్లా కేంద్రం సంగారెడ్డి శివారులోని ఇర్ఫాని దర్గా 24 వ ఉర్సు ఉత్సవాలు అక్టోబర్ 1,2 వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఇర్ఫాని దర్గా పీఠాధి ఉమర్ బీన్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం పోస్టర్లను ఆవిష్కరించారు . ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 1న గంధం ఊరేగింపు, అఖిల భారత కవి సమ్మేళనంలో ప్రపంచ ప్రఖ్యాత కవులు పాల్గొంటారని పేర్కొన్నారు. 2 వ తేదీన దీపారాధన, ఖవ్వాలి అన్నదాన కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. భక్తులు వివిధ ప్రాంతాలు ఇతర జిల్లాల రాష్ట్రల నుండి పాల్గొంటారని తెలిపారుకార్యక్రమంలో అన్వర్, అహ్మద్ ఇర్ఫాని మహమ్మద్, నూమాన్ తదితరులు పాల్గొన్నారు





అంగరంగవైభవంగా గణేష్ శోభయాత్ర

తాండూర్, సెప్టెంబర్ 18, వార్త దీపిక న్యూస్ :

వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని గాంధీ చౌక్ ఏరుర్ వార్డు కాంపౌండ్ వాసులందరూ భక్తిశ్రద్ధలతో వినాయకుని స్థాపించుకుని రోజు ఉదయం సాయంత్రం పూజాకార్యాక్రమాలు నిర్వహించి సామూహికంగా భజన పాటలు, కోలాటాలు, మహిళలు నృత్యాలు, చిన్నారుల ఆటపాటలతొ చాలా ఉత్తమంగా జరుపుకున్నారు. తరువాత అల్పాహారం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. చివరి రోజు నిమజ్జనంలో భాగంగా మహా ప్రసాదాన్ని ఏర్పాటు చేసుకొని భక్తిశ్రద్ధలతో ఏరుర్ వార్డు కుటుంబ సభ్యులు గణనాథునికి ఘన విడుకొలు శోభయాత్రను నిర్వహించి సాగనం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా పక్కనే ఉన్న శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఆచారి, మాతాజీలు, కమిటీ సభ్యులు,భక్తిశ్రద్ధలతో ఆ వినాయకుని ఐదు రోజులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.









గణనాథులను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

తాండూర్, సెప్టెంబర్ 18, వార్త దీపిక న్యూస్ :

మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తాండూర్ లో వివిధ గణనాయకుల మండపాలను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా శ్రీ చెరువు వెంటి ఈశ్వర దేవాలయం బసవేశ్వర నగర్ వినాయకుని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. వారికి ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ అధ్యక్షులు వాలి శాంతు కుమార్, కార్యదర్శి జొన్నల బసవరాజు, కోశాధికారి వాలి శ్రవణ్, అభివృద్ధి కమిటీ అధ్యక్షులు చన్వీరయ్య స్వామి, భక్తులు పాల్గొన్నారు.



ప్రధానికి ఆశీర్వాద దీపం..!

సంగారెడ్డి, సెప్టెంబర్ 18, వార్త దీపిక న్యూస్ :


భారత దేశ ప్రధాని దామోదర్ దాస్ నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని రైల్వే స్టేషన్ ఆంజనేయ దేవాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆశీర్వాద దీపాన్ని వెలిగించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ మన దేశ ప్రధాని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజులు జరుపుకోవాలని ఆ పరమేశ్వరుని కృప వారిపైన ఉండాలని భగవంతుని వేడుకోవడం జరిగింది. మన ప్రధాని హయాంలో ప్రపంచ దేశాలే మన దేశం వైపు సగర్వంగా చూస్తుండడం మనకందరికీ గర్వకారణం అని అన్నారు. వికారాబాద్ జిల్లాలో ఆశీర్వాద దీపాన్ని వెలిగించినటువంటి ప్రతీ కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ కుమార్, బిజెపి ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ నాగారం మల్లేష్, సీనియర్ నాయకులు గాజుల శాంత కుమార్, కృష్ణ ముదిరాజ్ పాల్గొన్నారు.



గణపయ్యను దర్శించుకున్న ఎమ్మెల్యే

జహీరాబాద్, సెప్టెంబర్ 18, వార్త దీపిక న్యూస్ :

పట్టణం 25వ వార్డు కౌన్సిలర్ జాకీర్ , విజేందర్ రెడ్డి ఆహ్వానం మేరకు వినాయకుడి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు పాల్గొని తీర్థ ప్రసాదం స్వీకరించారు. విఘ్నాలను తొలగించి, విజయాలను ప్రసాదించే శ్రీ గణనాథుని కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్ రావు పాల్గొన్నారు. సమాజానికి సేవ చేయడం గణనాథునికి సమర్పించే గొప్ప భక్తి. ఇలాంటి పవిత్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు హృదయపూర్వక అభినందనలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, కౌన్సిలర్ లు అబ్దుల్లా, మహిపాల్, గౌస్ గోరి,పాండు,నాయకులు చిన్న రెడ్డి, అనుషమ్మ, గణేష్, సిరాజ్, చంద్రయ్య, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.



గణపతి బప్పా మోరియా

ఘనంగా గణపయ్య శోభయాత్ర

తాండూర్ సెప్టెంబర్ 18, వార్త దీపిక న్యూస్ :

వినాయక నవరాత్రి సందర్భంగా తాండూరులో ఐదు రోజులు వినాయకులను భక్తిశ్రద్ధలతో పూజలు అందించిన తర్వాత ఐదవరోజు శుక్రవారం నిమజ్జనానికి వినాయక మండపాల నుంచి బయలుదేరిన గణనాథులు, గణపతి బప్పా మోరియా అంటూ భక్తుల నినాదాలతో బ్యాండ్ బజానతో కుర్రవాళ్ళ కేరింతలు ఉండమా,వరుస క్రమంలో బయలుదేరాయి. హిందూ ఉత్సవ కేంద్ర సమితి వారు నిర్వహించిన ఆశీర్వాద సభలో పలు రాజకీయ నేతలు పాల్గొన్నారు. పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, ప్రస్తుత మున్సిపల్ చైర్ పర్సన్ నిరజబాల్ రెడ్డి, కౌన్సిలర్లు పార్టీ అధ్యక్ష కార్యదర్శులు మార్కెట్ కమిటీ సభ్యులు అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులు ఒకే ఆశీర్వాద సభపై నిలుచుండి ఆ వినాయక శోభయాత్రలో పాల్గొని ఆలయమంటప అధ్యక్ష కార్యదర్శులకు సన్మానాన్ని అందిస్తూ నిమజ్జన శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు.



వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ పోస్టర్ ఆవిష్కరణ

కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

వార్త దీపిక న్యూస్

కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌తో కలిసి 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్--2027' పోస్టర్‌ను ఆవిష్కరించారు. 15--29 ఏళ్ల యువతీ యువకులు తమ ఆలోచనలను దేశ ప్రధాని నరేంద్ర మోదీతో పంచుకునే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.యువత ఎఎఎష్ట్రుతీఫ్.స్ర్తశీఱ.అఅ పోర్టల్‌లో సెప్టెంబర్ 30లోగా నమోదు చేసుకోవాలని, తెలంగాణ యువత ఈ కార్యక్రమంలో ముందంజలో ఉండేలా కళాశాలల యాజమాన్యాలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, జిల్లా యువజన అధికారి గోలి తిరుపతి రెడ్డి, కార్యక్రమ అధికారి జి. కిరణ్ కుమార్, మై భారత్ వాలంటీర్ బకారం అక్షయ్ పాల్గొన్నారు.

ఎబివిపి ఆధ్వర్యంలో సెమినార్

సంగారెడ్డి, సెప్టెంబర్ 17, వార్త దీపిక న్యూస్ :

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, శాఖ ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ ఆంథోనీ డిగ్రీ కళాశాలలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల అణచివేతకు వ్యతిరేకంగా ప్రజలు, యోధులు పోరాడారు. భారత ప్రభుత్వం సెప్టెంబర్ 17, 1948న 'ఆపరేషన్ పోలో' పోలీసు చర్య ద్వారా హైదరాబాద్‌ను భారత యూనియన్‌లో విలీనం చేసింది. నిజాం పాలన నుంచి విముక్తి పొంది, ప్రజలకు స్వేచ్ఛ లభించిన ఈ చారిత్రక సంఘటన జ్ఞాపకార్థం. సెప్టెంబర్ 17ను విమోచన దినంగా పాటిస్తారు అని వారు తెలిపారు. నిజాం సైన్యాధిపతి సయ్యద్ అహ్మద్ ఎల్-ఎడ్రూస్ లొంగిపోయారు. నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ రేడియో ద్వారా తన ఓటమిని, కాల్పుల విరమణను ప్రకటించి, భారత్‌లో హైదరాబాద్ విలీనాన్ని అంగీకరించారు. ఫలితం: సెప్టెంబర్ 18న అధికారికంగా లొంగిపోవడం పూర్తయింది. దీంతో నిజాం నిరంకుశ పాలన అంతమై, ప్రజలకు రజాకార్ల హింస నుంచి విముక్తి లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో అతిథిగా విజయ్ రెడ్డి, జాతి కార్యవర్గ సభ్యులు జాల్లారెడ్డి, జిల్లా కన్వీనర్ రాజుగారు, శ్రావణి, ధనరాజ్ , శ్రీనివాస్ కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.





రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి ఎస్పీ తక్షణ సహాయం

సంగారెడ్డి, సెప్టెంబర్ 17, వార్త దీపిక న్యూస్ :

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా సదాశివపేటలోని ఊబ చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించేందుకు వెళ్లి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి సహాయం చేశారు. శుక్రవారం సదాశివపేట మండలం పరిధిలోని నందికంది గ్రామ సమీపంలో జాతీయ రహదారి--65పై రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న ఎస్పీ వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్నారు.ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు జిల్లా ఎస్పీ తక్షణ సహాయం అందించి, సిబ్బంది, స్థానిక ప్రజల సహకారంతో పోలీసు వాహనం , అంబులెన్స్ ద్వారా వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం గాయపడిన వారికి మేరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డీఎస్పీ సత్యయ్య గౌడ్, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్ తదితర పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.






మంటలు రేపిన ఇంటి దీపం

తాండూర్, సెప్టెంబర్ 17, వార్త దీపిక న్యూస్ :

తాండూర్ గాంధీ నగర్ లో ఇంట్లో దేవుడి దగ్గర వెలిగించిన దీపంపై బట్టలు పడడంతో ఆ బట్టలు అంటుకొని ఇంటిని దగ్ధం చేయడం జరిగింది . ఈ విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ భర్త సంతోష్ గౌడ్ వెంబడే ఫైర్ డిపార్టుమెంటుకు సమాచారం అందించడంతో ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి హుటా కొట్టిన సంఘటన స్థలానికి చేరుకొని బాధ్యత కుటుంబాన్ని పరామర్శించారు. రూ. 30 వేలు ఆస్తి నష్టం జరిగిందని ఫైర్ సిబ్బంది ప్రాథమిక అంచనాకు వచ్చారు.



Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984